క్లుప్తంగా

ఏసీ కళాశాలలో స్వాతంత్ర్య వేడుకలు



నెహ్రూనగర్: ఆంధ్ర క్రైస్తవ న్యాయ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా అదనపు కోర్టు న్యాయమూర్తి బందెల అబ్రహం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర క్రైస్తవ న్యాయ కళాశాలలో విద్యనభ్యసించి, ఈరోజు అదే కళాశాలలో జాతీయ జెండా ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.గురవయ్య, కరస్పాండెంట్ జి.ఎలిషా పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి



పట్నంబజారు: మహనీయులు చూపిన బాట ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని గుంటూరు నగర ఇన్‌చార్జి ట్రాఫిక్ డీఎస్పీ ఎ.శివాజీరాజు చెప్పారు. నగరంపాలెంలోని డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డీఎస్పీ శివాజీరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతతో వారి విధులు నిర్వర్తించాలన్నారు. ట్రాఫిక్ విభాగం అంటేనే ఎంతో కష్టంతో కూడిన పని అని, దానిని బాధ్యతతో నిర్వర్తించి ముందుకు సాగుతున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ప్రశంసా పత్రాలు అందుకున్న ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుళ్లు లాసానీ బాషా, వెస్ట్ ట్రాఫిక్ పోలీసులను అభినందించారు.

పౌష్టికాహార కిట్లు పంపిణీ

గుంటూరు మెడికల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోరంట్లలోని ప్రభుత్వ ఛాతి, సాంక్రమిక ఆస్పత్రులో ఫీడ్ మై నేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందికి పౌష్టికాహార కిట్‌లు అందజేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకంటి రఘు, సేఫ్ కేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.నిఖిల చేతుల మీదుగా పౌష్టికాహార కిట్‌ల పంపిణీ చేశారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ రఘు మాట్లాడుతూ పదేళ్లుగా ప్రత్యేక చిన్నారులకు ప్రతి రెండో శనివారం సేఫ్ కేర్ సెంటర్ వారు.పౌష్టికాహారం అందిస్తున్నారని, మానత్వంతో వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎం.భాస్కరరావు, ఆర్ఎంఓ డాక్టర్ నాగేశ్వరరావు, షేక్ సుగుణ, న్యూట్రీషియన్ ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్ కోడిరెక్క కోటిరత్నం, సూపర్ వైజర్లు సంతోష్‌కుమార్, సుజాత పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు

గుంటూరు మెడికల్: స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్‌నారాయణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. వారి త్యాగాలు స్మరించుకుటూ ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి ఉండాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత దేశ కీర్తిని నలుమూలల విస్తరింప చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు కిడాంబి దేవరాజన్, నేరేళ్ల మాధవరావు, యడ్లపాటి స్వరూపరాణి, భీమనేని చంద్రశేఖర్, ఈదర శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, టి.వి.రావు, టి.శ్రీనివాసరావు, భరంగ్ రామకృష్ణ పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

లక్ష్మీపురం: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయజెండాను మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు విజయ్ ఆవిష్కరించారు. లింగంశెట్టి ఈశ్వరరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బిళ్ళా సునీల్, గడ్డంపాల్ విజయ్ కుమార్, కుచనపూడి విజయ పాల్గొన్నారు.

జిల్లా సీపీఐ కార్యాలయం వద్ద..

గుంటూరు కొత్తపేటలోని సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు 17, 18 తేదీల్లో గుంటూరులో జిల్లా 26వ మహాసభలు జరుగనున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయడానికి అన్ని పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

కన్న స్కూల్లో జాతీయ పతాకావిష్కరణ

గుంటూరు ఎడ్యుకేషన్: రైలుపేటలోని కన్న ఇంగ్లిషు మీడియం పాఠశాలలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వాణిజ్య పన్నులశాఖ విశ్రాంత డెప్యూటీ కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. దేశాభివృద్ధికి అందరు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమం స్ఫూర్తితో పనిచేయాలి



ఎన్టీఆర్ స్టేడియంలో జెండా ఆవిష్కరిస్తున్న మేయర్ రవీంద్ర, పక్కన కమిషనర్ పులి శ్రీనివాసులు

నెహ్రూనగర్: స్వాతంత్ర్య ఉద్యమంలో గుంటూరు పాత్ర ఎనలేదనిదని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పేర్కొన్నారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలసి శుక్రవారం 79 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, జిన్నా టవర్ దగ్గర, ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. హిమని సెంటర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బంది, కార్యదర్శులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, డెప్యూటీ మేయర్ షేక్ సజీల, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలి

గుంటూరు మెడికల్: స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర లక్ష్యంతో ముందుకు సాగాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి అన్నారు. స్థానిక లక్ష్మీపురంలోని ది గుంటూరు జిల్లా ల్యాబ్ అండ్ ఎక్సెరే ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులందరూ శుభ్రమైన వాతావరణంలో జీవించడం వలన మంచి సమాజాన్ని నిర్మించుకోవచ్చు అన్నారు. బలమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి, కార్యదర్శి కె.శ్రీహరిలు మాట్లాడుతూ ఆపద కాలంలో సంఘ సభ్యులకు అండగా, పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మురళీ బాబూరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్, డాక్టర్ వంశీకృష్ణ, ఆనం బాలవాణి, ఆనం నందగోపాలరెడ్డి, డాక్టర్ నర్మద సాయి లక్ష్మిరెడ్డి, అసోసియేషన్ నగర అధ్యక్షుడు ఎం.వెంకటలక్ష్మణ్, కార్యదర్శి బి.శ్రీనివాస్, ట్రెజరర్ ఎస్.వి.రమణ, పాల్గొన్నారు.

ఎన్జీవో హోంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గుంటూరు మెడికల్: గుంటూరులోని ఏపీ ఎన్జీవో కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, సెక్రటరీ ఆరుధ్యల శ్యామ్‌సుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్ షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు అందించిన అమర వీరులకు ఘన నివాళులర్పించారు. ఉద్యోగులు, నిజాయతీ, నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి, ప్రజల మధ్య వారధిగా ఉండి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. జాతీయ జెండాను ఎగురవేసి ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్నవారిని అభినందించారు. వారాహి డెంటల్ కేర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం, వాసన్ ఐ కేర్ హాస్పటల్ సహకారంతో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో నాయకులు వెంకటరెడ్డి, జానీ బాషా, కృష్ణ కిషోర్, విజయ్, శ్రీవాణి, విజయలక్ష్మి, కళ్యాణ్‌కుమార్, కోటేశ్వరరావు, రామకృష్ణ, గాబ్రియేలు తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో వేడుకలు

గుంటూరు మెడికల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గుంటూరు జీజీహెచ్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలువురు వైద్యులు, వైద్య సిబ్బందికి, వైద్య సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ యశస్వి రమణ మాట్లాడుతూ జీజీహెచ్‌లో



డాక్టర్ యశస్వి రమణ నుంచి అవార్డు అందుకుంటున్న సీఎంఓ డాక్టర్ రాణి



డీఎంహెచ్‌ఓ విజయలక్ష్మిని సన్మానిస్తున్న ల్యాబ్ అండ్ ఎక్సెరే అసోసియేషన్ నేతలు



జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు

త్వరలోనే మోకీలు మార్పిడి ఆపరేషన్లు, లివర్ మార్పిడి ఆపరేషన్లు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రిలో రూ.100 కోట్లతో నిర్మాణం జరుగుతున్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ భవనం, రూ.10 కోట్లతో సర్వీస్ బ్లాక్, త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయి స్వేచ్ఛా వాయువులు మనకందించారని, ఆ మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా వైద్యులు, వైద్య సిబ్బంది విధులకు పునరంకితం అవ్వాలన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ ఆర్ఎంఓ శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ చింతల పూడి నాగేశ్వరరావు, నర్సింగ్ అధికారులు, నర్సింగ్ సిబ్బంది, డెప్యూటీ సూపరింటెండెంట్లు చంద్రకుమార్, శ్యామకుమార్ పాల్గొన్నారు.

కూటమి పాలనలో మరో బిహార్‌గా రాష్ట్రం

- పోలీసులను రౌడీల్లా వాడుకుంటున్న చంద్రబాబు
- వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా ధ్వజం



పట్నంబజారు: కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ బిహార్‌లా మారిపోయిందని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ అనేదే లేకుండా పోయిందని మండిపడ్డారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆమె కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నిక.. విజయం అనుకోవడం కూటమి ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని దాడులు, దౌర్జన్యాలు, రిగ్గింగ్ చేసి దొంగ ఓట్లు వేసుకున్నారని ఆరోపించారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు ప్రజలు ఇచ్చినవి కావని ప్రజలందరికీ తెలుసన్నారు. ఎలక్షన్ నైతికంగా జరగలేదని, ఓటర్లను స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకొని ఇవ్వలేదని, పోలీసులు టీడీపీ కార్యకర్తలు మాదిరిగా వ్యవహరించారని ఆరోపించారు. దొంగ చాటుగా అరాచకం సృష్టించి.. చరిత్ర సృష్టించామని సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పోలీసులను రౌడీలు మాదిరిగా వాడుతోందని, డీఎస్పీ స్థాయిలో ఉన్న వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. కూటమి పాలన చూస్తున్న ప్రజల్లో ప్రజాస్వామ్యం ఎటు పోతుందో అని ఆవేదన కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పోయిందని, కూటమి కోసం అత్యుత్సాహం చూపిస్తున్న అధికారులు టీడీపీ తీర్థం పుచ్చుకుంటే మంచిదన్నారు. న్యూట్రల్‌గా ఉండవలసిన ఎలక్షన్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరించడం భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ చూడలేదన్నారు. భారత రాజ్యాంగ విలువలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని, ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోలేని పరిస్థితి ఉన్నప్పుడు అసలు ఎన్నికలు ఎందుకని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ప్రజలు తిరుగుబాటు చేసిన రోజు పోలీసుల తుపాకీలు, లాఠీలు కూడా పనికిరావన్న విషయాన్ని గుర్తించాలన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలు రీపోలింగ్ నిర్వహించాలని, సుప్రీంకోర్టు స్పందించి ఎలక్షన్ కమిషన్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నూరిఫాతిమా చెప్పారు.

గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్‌లో పంద్రాగస్టు వేడు



వాకింగ్ ట్రాక్‌లో సుధాకర్‌కు సత్కారం



జెండా ఎగురవేసిన ఆతుకూరి ఆంజనేయులు

నగరంపాలెం: స్థానిక గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్‌లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని చార్టర్డ్ అకౌంటెంట్ సుధాకర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో గుజ్జనగుండ్ల వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, కార్యదర్శి ఇక్కుర్తి భానుప్రకాష్, కోశాధికారి జి.రవిశంకర్ పాల్గొన్నారు.

వాసవిక్లబ్ గుంటూరు ఆధ్వర్యంలో

స్థానిక సంపత్‌నగర్ శ్రీరామకృష్ణ శిశుమందిర్‌లో వాసవిక్లబ్ గుంటూరు, మహిళా గుంటూరు, యువ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. అధ్యక్షుడు అశోక్‌కుమార్, జిల్లా గవర్నర్ శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, మహిళా క్లబ్ అధ్యక్షురాలు రాయవరపు అనూరాధ, ప్రధాన కార్యదర్శి కూనిశెట్టి చంద్రశేఖర్, ఆకుల మురళీకృష్ణ, మున్నలూరి గౌరీశంకర్ పాల్గొన్నారు.

పలు విద్యాసంస్థల్లో పంద్రాగస్టు వేడుకలు

గుంటూరు ఎడ్యుకేషన్: సంగడిగుంటలోని బాపూజీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా బాపూజీ కమిటీ అధ్యక్షుడు సాధు శివశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు పచ్చిపులుసు రాఘవరావు, గౌరవాధ్యక్షుడు గుంటూరు సత్యనారాయణ, కోశాధికారి మాజేటి ప్రసాద్, డిగ్రీ కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీమేధలో..

గుంటూరు ఎడ్యుకేషన్: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన సమరయోధులను స్మరించుకోవడం మన బాధ్యత అని శ్రీమేధ విద్యాసంస్థల డైరెక్టర్ అన్నా నందకిషోర్ అన్నారు. శుక్రవారం కొత్తపేటలోని శ్రీమేధ క్యాంపస్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో...

గుంటూరు మెడికల్: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం స్థానిక నాజ్‌సెంటర్‌లోని ఆంధ్రా ప్రైమ్ హాస్పిటల్‌లో ఏపీ ఐడీసీ చైర్మన్, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డేగల ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, వారి త్యాగాల అందరూ గుర్తుంచుకోవాలన్నారు.

జైన్ హైస్కూల్లో జెండా ఆవిష్కరణ

గుంటూరు ఎడ్యుకేషన్: సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎండీ మున్ను జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

లక్ష్మీపురం: స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని మాజీ రాజ్య సభ సభ్యులు యలమంచలి శివాజీ అన్నారు. గుంటూరు అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండాశివరామిరెడ్డి, విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడారు.

స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి



భాష్యం జూనియర్ కళాశాలలో డాక్టర్ నిమ్మల శేషయ్య, భాష్యం రామకష్ణ

గుంటూరు ఎడ్యుకేషన్: స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు. శుక్రవారం సాయిబాబారోడ్డులోని భాష్యం జూనియర్ కళాశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ పతాకావిష్కరణ గావించారు. కార్యక్రమంలో భాష్యంవిద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, భాష్యం హరిబాబు పాల్గొన్నారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి



జెండాను ఆవిష్కరిస్తున్న నూరిఫాతిమా, పార్టీ నేతలు తదితరులు

వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా

పట్నంబజారు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా ఆవిష్కరించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆమె కార్యాలయంలో తొలుతగా మువ్వెన్నల జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాతగుంటూరు, నందివెలుగు రోడ్డు, కొత్తపేట, పొన్నూరు రోడ్డు, కాకానిరోడ్డు, మంగళదాస్‌నగర్, ఆర్టీసీ కాలనీ, వాసవినగర్, నెహ్రూనగర్, శ్రీనగర్‌తో పాటు అనేక ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూరిఫాతిమా మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలితాలన్నారు. దేశ కోసం త్యాగం చేసిన ప్రతి ఒక్క మహనీయులను భావితరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.

ప్రస్తుత సమాజంలోనూ వివక్ష

విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్



జెండా ఆవిష్కరిస్తున్న విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్

నెహ్రూనగర్: స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినప్పటికి ఇంకా భారతీయ సమాజంలో కుల, మత, లింగ వివక్షత, అణచివేత భయపెడుతున్నాయని విశ్రాంత ఐఏఎస్ అధికారి డి.విజయ్ కుమార్ తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అరండల్‌పేటలోని లెర్ప్ ఇండియా ఇంటర్నేషన్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం ప్రకారం స్వాతంత్ర్యం సాధించడం అంటే దేశంలో ఉన్న మెజార్టీ ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనార్టీల ఆర్థిక, రాజకీయ, సామాజిక, సమానత్వం సాధించడమేనన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీనివాసరావు, న్యాయవాదులు సుదీప్తి, అనసూయ పాల్గొన్నారు.

బండి సాహితిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

బండి సాహితిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బండి అశోక్‌రెడ్డి, సుధారాణి, మల్లికార్జునరావు, రామకృష్ణ పాల్గొన్నారు. శ్రీ ఆంధ్ర రాష్ట్ర దేశ విశ్వబ్రాహ్మణ సమాజం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో అరండల్‌పేటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు జంపని రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు. ఆనాటి మహనీయుల స్వేచ్ఛ త్యాగాల ఫలితమే ఈనాటి స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామని వీఎస్ఆర్ హై స్కూల్ కరస్పాండెంట్ వంగా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఏటుకూరు రోడ్డులో విద్యార్థులతో కలిసి మానవ హారం నిర్వహించారు.

మహనీయులను స్మరించుకోవాలి

బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ



బజరంగ్ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న సీఈఓ మురళీకృష్ణ

కొరిటెపాడు(గుంటూరు): దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ అన్నారు. పట్టాభిపురంలోని బజరంగ్ అర్బన్ ఇన్ఫ్రా కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత మురళీకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం- పరమార్థం మనం చూపే సామాజిక బాధ్యతలోనే నిగూఢమై ఉందని వెల్లడించారు. భారత జాతి ఐక్యంగా సాగించిన పోరాటాల ఫలితంగా లభించిన స్వేచ్ఛా స్వాతంత్రాల ఫలాలను మరింత అప్రమత్తతో సమైక్యతా భావనతో నిలబెట్టుకోవాలని కోరారు. దానికి ప్రతి పౌరుడు తన బాధ్యతలను నిబద్ధతతో నెరవేర్చాలని పేర్కొన్నారు.

మన దేశం, మన సమాజంలోని ప్రజలపై పరస్పర బాధ్యతను కలిగి ఉండటం, వారికి ప్రేమను పంచడంలోనే దేశ సమైక్యత–సమగ్రత ప్రతిబింబిస్తుందని పునరుద్ఘాటించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా ఈ దేశాన్ని రక్షించుకోవాలని సూచించారు. ఈ ప్రాజెక్టు అతి త్వరలో పూర్తి చేసి రాబోయే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఇక్కడ నివాసితులతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో బజరంగ్ ఫౌండేషన్ డైరెక్టర్లు సిద్దినేని శ్రీనివాసరావు, సమీర్ నందన్, ప్రాజెక్టు మేనేజర్ దురాయి, సుష్మ స్వరాజ్, నూకల చంద్రశేఖర్, ఆఫీసు సిబ్బంది, ఇంజనీర్లు కార్మికులు పాల్గొన్నారు. జి.సుబ్బారావు, ఎస్.సమీర్‌నందన్, ప్రాజెక్టు మేనేజర్ సుధాకరరెడ్డి పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం

కొరిటెపాడు(గుంటూరు): ది గుంటూరు కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం బ్రాడీపేటలోని బ్యాంక్ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. యూనియన్ అధ్యక్షుడుగా మొహమ్మద్ ఇనాయతుల్లా, ఉపాధ్యక్షుడుగా బండారుపల్లి వేణుగోపాలరావు, కార్యదర్శిగా షేక్ మస్తాన్‌వలి, కోశాధికారిగా హరిత శ్రావ్య, జాయింట్ సెక్రటరిగా పాశం సుబ్బారెడ్డి, అలాగే సభ్యులుగా నార్నే శ్రీనివాస్ చౌదరి, కొండవీటి శ్రీనివాసరావు, దొడ్డా ఓం ప్రకాష్, జొన్నలగడ్డ హేమావతి, మద్రిపూడి తంగెళ్ల, కె.వెంకట రాజేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఏఐటీయూసీ కార్యదర్శి వెలుగూరి రాధాకృష్ణమూర్తి, అర్బన్ బ్యాంక్ రాష్ట్ర ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యదర్శి కేవీఎస్ రవి కుమార్ పాల్గొన్నారు.

కళాకారులకు ప్రోత్సాహం అభినందనీయం



సన్మానగ్రహీతలతో నిర్వాహకులు

నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఏపీ ప్రభుత్వ సజనాత్మకత, సంస్కృతి సమితి భాషా సాంస్కృతిక శాఖ, కళాంజలి క్రియేషన్స్ సంయుక్తంగా శుక్రవారం శ్రీటి.వి. జాతీయ కళాశ్రీ పురస్కార సభ నిర్వహించారు. ఆలయ పాలకవర్గం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఆలోకం పెద్దబ్బాయి మాట్లాడుతూ కళారంగానికి శ్రీటి.వి చిట్టినేని లక్ష్మీనారాయణ చేస్తున్న సేవలతోపాటు కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం మల్లాది శివన్నారాయణ(రంగస్థల టి.వి.రంగం), ఆరాధ్యుల కోటేశ్వరరావు(పౌరాణిక నాటక రంగం), వైద్యులు వి.వి.రామ్‌కుమార్(వైద్యం), ఆలోకం పెద్దబ్బయ్య(సామాజిక, సాంస్కృతిక రంగం), ఏపీ సీతారామయ్య(తెలుగుభాషా రంగం), గాయనీ పత్రి నిర్మల(కళా రంగం), దామచర్ల శ్రీనివాసరావు(సామాజిక సేవా రంగం), సాదినేని మురళీమోహనరావు(విద్యా రంగం)ను శ్రీటీవీ జాతీయ కళాశ్రీ పురస్కారాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ శిల్పారామమం చైర్మన్ మంజులారెడ్డి, టి.వి.నిర్మాత, నటులు డాక్టర్ వాలేటి అప్పారావు, కళారత్న డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ, పత్రి నిర్మల, డాక్టర్ ఏ కోటేశ్వరరావు పాల్గొన్నారు.